క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బాన్సువాడ : పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ నాందేవ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారిపై ఉన్న అంబేడ్కర్ చౌరస్తా నుంచి అటవీశాఖ కార్యాలయం వరకు ఇరువైపుల విద్యుత్ లైన్లను మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.

ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు



బాన్సువాడ : జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను శనివారం బాన్సువాడ బీజేపీ నేతలు కలిశారు. హైదరాబాద్‌లో తన నివాసంలో ఎంపీని కలిశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎంపీ సూచించారు. గత ఎన్నికల్లో తాను ఎంపీగా గెలవడానికి బాన్సువాడ నియోజకవర్గమే కారణమని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ కర్గే, అర్సపల్లి సాయిరెడ్డి, డాకయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మద్నూర్(జుక్కల్) : మండలంలో బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండల ఇన్‌చార్జి ఆకుల భరత్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు తెప్పవార్ తుకారం అధ్యక్షతన బూత్ స్థాయి అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈనెల 12న హైదరాబాద్‌కు వస్తున్నారని, ప్రతి బూత్‌స్థాయిలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు కృష్ణపటేల్, తుల సంతోష్, హన్మాండ్లు, అనిల్, అక్షయ్ పటేల్, వీరేశం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ సమాజ్ కమిటీ ఎన్నిక



మద్నూర్(జుక్కల్) : మద్నూర్ పట్టణ వీరశైవ లింగాయత్ సమాజ్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జబ్రె సంతోష్, ఉపాధ్యక్షుడిగా శివదాస్, కార్యదర్శిగా రాజు స్వామి,కోశాధికారిగా బాల్‌రాజ్ స్వామి,సభ్యులుగా సుభాష్,శివాజీ అప్ప,రాచప్ప, శ్రీనివాస్ పటేల్, రాజు స్వామిలను కమి టీ సభ్యులుగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.

హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి



మద్నూర్(జుక్కల్) : మండలంలోని సలాబత్‌పూర్‌లో ఉన్న హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. ఉదయం ఆలయ అర్చకులు విజయ్, అరవింద్, శైలేంద్ర మహరాజ్ ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారి విగ్రహాలను గ్రామంలో భజన, కీర్తనలతో పల్లకి ఊరేగింపు సేవా కార్యక్రమం నిర్వహించారు.

కేటీఆర్ సమావేశాన్ని సక్సెస్ చేయాలి



మాచారెడ్డి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బాల్ చంద్రం పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10గంటలకు కామారెడ్డిలో సత్య గార్డెన్‌లో సమావేశం ఉంటుందన్నారు. గజ్యానాయక్ తండా మాజీ సర్పంచ్ హంజీ నాయక్, నాయకులు శ్రీధర్ రావు, అజీజ్, భాస్కర్, కిషన్ ఉన్నారు.



బీబీపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రథయాత్ర



దుర్కిలోని సోమేశ్వరాలయంలో భక్తుల సందడి



కోటదుర్గమ్మ ఆలయంలో శివపార్వతుల కల్యాణం



కృష్ణాజీవాడి శివాలయంలో భజనలు చేస్తున్న భక్తులు

హరహర మహాదేవ..

- వాడవాడలా ఆలయాల్లో అన్నదానాలు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీలు

జిల్లావ్యాప్తంగా శనివారం ఆయా శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాలు జరిగాయి. పెద్దఎత్తున అన్నదానాలు చేశారు. ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.



నిజాంసాగర్ చంద్రమౌళీశ్వరాలయంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే పూజలు



కాచాపూర్ వీరేశ్వరాలయంలో అన్నపూజ



తాడ్వాయిలోని మల్లికార్జునాలయంలో..



భిక్కనూరులోని సిద్ధరామేశ్వరాలయంలో అలంకరణ



కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లిలో పల్లకీసేవలో భక్తులు

ఉత్సవాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని రుద్రారంలో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హాజరయ్యారు. శనివారం గ్రామ శివారులోని శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.



రుద్రారంలో శివరాత్రి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

అలరించిన ఎడ్లబండ్ల ప్రదర్శనలు



త్రిలింగేశ్వరాలయం వద్ద ఎడ్లబండ్ల ప్రదర్శన

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని తాండూర్ శివారులోని త్రిలింగేశ్వరాలయం వద్ద శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. కొందరు భక్తులు ఎడ్లబండ్లు అందుబాటులో లేక ట్రాక్టర్లను తిప్పారు. నాగిరెడ్డిపేట పోలీసులు బందోబస్తు చేపట్టారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో ఎడ్లబండ్ల ప్రదర్శన కార్యక్రమాన్ని ఘణంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయం చుట్టు ఎడ్లబండ్లను ప్రదర్శించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ప్రాంగణాల్లో అగ్నిగుండాలు



వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో అగ్నిగుండం వద్ద భక్తులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అగ్నిగుండం నిర్వహించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి, పద్మాజివాడిలోని గల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో సనాతన భజన మండలి సభ్యులు భజనకీర్తనలు ఆలపించారు. వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బద్దం శ్రీనివాస్ రెడ్డి, మడిపెద్ది కవిత ఆనంద్, ఆలయ కమిటి చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి, వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, వంకాయల రవి, వడ్ల రాజేందర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, భజన మండలి సభ్యులు తదితులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరాలయంలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో శనివారం అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆలయ ఆవరణలో అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు. అనంతరం అగ్ని గుండాల నుంచి భక్తులు నడిచి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సంగమేశ్వరప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానాలు



దుర్కి సోమేశ్వర ఆలయంలో అన్నదానం



మద్నూర్ సోమలింగాల ఆలయంలో..



బాన్సువాడ పట్టణంలోని శివాలయంలో..



రామారెడ్డిలోని అన్నారంలో..



కృష్ణాజీవాడి రాజరాజేశ్వరాలయం వద్ద..



పెద్దకొడప్‌గల్‌లోని పాపహరేశ్వర శివాలయంలో..

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి



బూర్గుల్‌లో సమావేశమైన బీజేపీ నాయకులు



ఎల్లారెడ్డిలో..

నిజాంసాగర్(జుక్కల్) : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపుకు ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రసాద్ అన్నారు. శనివారం మహమ్మద్‌నగర్ మండ లంలోని బూర్గుల్ గ్రామ అంజనేయ స్వామి ఆలయం వద్ద మండల బీజేపీ కార్యవర్గ కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాముసేట్, మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడు పోలీస్ రాజు, ప్రధాన కార్యదర్శి సతీష్, నాయకులు యాదయ్య, అంజవ్వ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ సమావేశం..

ఎల్లారెడ్డి : బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని బీజేపీ నాయకులు అన్నారు. శనివారం ఎల్లారెడ్డిలో బీజేపీ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎస్సీ మోర్చా నాయకులు దేవేందర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బీజేపీ గెలుపునకు పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో బాలకిషన్, సతీష్, రాజేష్, బాలరాజు తదితరులున్నారు.

బాలరాజుకు డాక్టరేట్ ప్రదానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన రాజారాం బాలరాజు శనివారం రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ గాంధీగ్రామ్ యునివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను 37వ కాన్వకేషన్ ఫంక్షన్‌లో అధికారికంగా ఇస్రో చైర్మన్ సోమనాథ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022కు గాను రూరల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా గ్రామాల్లోపారిశుధ్యం, విద్య, వైద్యం, పంచాయతీల పాలనపై పరిశోధన చేసినట్లు తెలిపారు. ప్రొఫెసర్ రాజు ప్రోత్సాహంతో పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే రుర్బన్ మిషన్, పోషణ అభియాన్, నేషనల్ లిటరసీ మిషన్ తదితర ప్రాజెక్టుల్లో పనిచేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుల నియామకం



సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు



లింగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సదాశివనగర్/లింగంపేట: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మర్కల్‌కు చెందిన మాజీ సర్పంచ్ జూకంటి సంగారెడ్డిను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, లింగాగౌడ్, సంపత్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కుప్రియాల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రైతుబంధు మండలాధ్యక్షుడు ఏలేటి భూంరెడ్డి, అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన మైనారిటీ సంఘం మండలాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సాదిక్‌అలీ శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బుర్ర నారాగౌడ్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శనివారం ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో నియమించారు. అలాగే మండల యూత్ అధ్యక్షుడుగా సుప్పాల రాజు నియమించారు. నాయకులు ఎల్లమయ్య, ఫతియొద్దిన్, మోహిద్, అశోక్, విఠల్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపెద్దలు శనివారం ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను కలిసి సన్మానించారు. కంది విఠల్, రూప్‌సింగ్, కిషన్‌రావు, నారాయణ తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా శ్రీధర్‌గౌడ్



శ్రీధర్ గౌడ్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ధర్మారెడ్డి మాజీసర్పంచ్ శ్రీధర్‌గౌడ్‌ను నియమించారు. దీంతోపాటు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా మండలంలోని రాఘవపల్లికి చెందిన శ్రీరామ్‌గౌడ్‌ను నియమించారు.

ఘనంగా ఉర్సు



బీబీపేట : మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట మీద ఉన్నటువంటి సయ్యద్ సాబుల్ దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నిర్వాహకుడు ఖాలీద్ ఆధ్వర్యంలో తన ఇంటి నుంచి ప్రసాదాన్ని, దట్టిని తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి కట్ట మీద ఉన్నటువంటి దర్గాకు చేరారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయానికి భూమిపూజ

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో శనివారం వ్యాపార సముదాయం నిమిత్తం విండో చైర్మన్ సదాశివరెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, ఎంపీటీసీ సంకరి లక్ష్మి, డైరెక్టర్లు భాస్కర్, నర్సవ్వ, ఉమామహేశ్వర్ రావు, బత్తుల రాములు, నారాయణ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ ఎడ్ల నర్సింలు, జనార్ధన్, రాజలింగం పాల్గొన్నారు.



కుష్టువ్యాధి నిర్మూలనకు పాటుపడాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): కుష్టువ్యాధి నిర్మూలనకు పాటు పడాలని మత్తమాల పీహెచ్‌సీ వైద్యులు శరత్ అన్నారు. శనివారం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది, ఏఎన్‌ఎంలు తదితరులున్నారు.

నేడు కొత్తాబాదిలో వైద్య శిబిరం

బాన్సువాడ రూరల్ : మండలంలోని కొత్తాబాదిలో ఆదివారం బాన్సువాడకు చెందిన సెవెన్ హిల్స్ ఆస్పత్రి, ఒమేగా ఫైర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఉంటుందన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఎల్లారెడ్డి: కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కోరుతు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు శనివారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతిపత్రం అందించారు. గతంలో కొంత మందిని రెగ్యులర్ చేసి మిగితావారిని వదిలేశారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు గంగారెడ్డి, సిద్ధురాజ్, కృష్ణప్రసాద్ తదితరులున్నారు.



వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

సంక్షిప్తం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బాన్సువాడ : బీర్కూర్ మండలం అన్నారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అభయ హస్తంలో భాగంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నందున గ్రామంలో జీరో విద్యుత్ బిల్లులు అందజేస్తున్నట్లు నాయకులు అన్నారు.

చంద్రకాంత్ రెడ్డికి సన్మానం

భిక్కనూరు : పంచాయతీరాజ్ సంఘటన్ జోనల్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, లింగారెడ్డి, భీంరెడ్డి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం జీపీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, జయప్రదీప్ ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకాష్, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సరస్వతి గౌడ్ ఉన్నారు.

గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

నిజాంసాగర్(జుక్కల్) : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత కరెంట్ గృహజ్యోతి పథకానికి సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ లోక్యా నాయక్ అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి, తెల్గాపూర్ గ్రామాల్లో గృహ జ్యోతి బిల్లులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిసింగ్, నగేశ్, కిష్టయ్య, హన్మంతు, సాయిలు తదితరులు ఉన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.